# అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం





# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 17 మే, 2026 | పేజీలు :06


## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి* హనుమకొండ డబ్బాలు జంక్షన్‌లో సిపిఐ రాస్తారోకో

**ప్రజాపక్షం/హనుమకొండ :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని, కేంద్ర సర్కార్ వైఫల్యంతోనే దేశంలో ధరల పెరుగుదల అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి విమర్శించారు. శనివారం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని డబ్బాలు జంక్షన్ వద్ద సిపిఐ హనుమకొండ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోతో భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి మాట్లాడుతూ కేంద్ర మోదీ ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని, దీంతో పేద ప్రజలు ఇబ్బందుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలెండర్ల ధరలను రూ. 993 పెంచడంతో రూ.3100కు చేరుకున్నదని, గృహ అవసరాల గ్యాస్ సిలెండర్ పై రూ.50 పెంచడం, అలాగే పెట్రోల్, డీజీల్ మీద లీటరు రూ. 3, పెంచడం జరిగిందని, దీంతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ సిలెండర్ ధరల వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై ఆర్థిక భారాలు పడతాయని అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నట్లని దుయ్యబట్టారు. వాహనదారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటీ రాజేందర్, నాయకులు పొనుగోటి రాము గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, కోడపాక బాబు, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటీ రజిత తదితరులతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వండి

### స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్ష/జనగామ:** దేవాదుల కింద పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసిప్రతి ఎకరాలకు నీరందించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడయం శ్రీ హరి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాజెక్టులపై సిఎస్ రా మకృష్ణారావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నవాబుపేట కెనాల్ 4ఎల్ వద్ద షెటర్, హెడ్ రెగ్యులేటర్ ఏ ర్పాటు చేయాన్నారు. అశ్వరావుపల్లి కుడి కాల్వ ద్వారా నీరు అందుతున్నా చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దేవాదుల ప్యాకేజ్ 6 పనులు పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం జరగడం వలన కాంట్రాక్ట ర్ పనుల చేయడం లేదన్నారు. జఫర్‌గడ్ ఆన్‌లైన్ రిజర్వాయర్ బలోపేతం కోసం గతంలోనే నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించాల ని కోరారు. దేవాదుల ప్యాకేజీ 3, ప్యాకేజీ 8లో బొమ్మకూర్ నుండి గండి రామారం ఎడమ కాల్వ చేపట్టేందుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేశారన్నారు. గండిరామారం ఎత్తిపోతల పథకంలో 3 లిఫ్టలకు 104కోట్లు మ ంజూరు అయ్యాయని అన్నారు. పనులు నత్తనడకన నడుస్తున్నాయని, అ లానే లిఫ్ట్1 కాలువ ద్వారా గ్రామాల్లో చెరువులు, కుంటలు నింపాలన్నా రు. పలు పెండింగ్ పనులకు కావల్సిన నిధులు మంజూరు చేయాలన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### కలెక్టర్ సత్యశారద

**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో శనివారం సమగ్ర శిక్ష తెలంగాణ, ఎఎల్‌ఐఎంసిఒ(దివ్యాంగుల ఉపకరణాల సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని దివ్యాంగులకు 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని, జీవితంలో ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో ఆగస్టు నెలలో నిర్వహించిన అసెస్‌మెంట్ క్యాంపులో అర్హులుగా గుర్తించిన 99 మంది దివ్యాంగ విద్యార్థులకు గాను మొత్తం 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ ఉపకరణాలలో బ్రెయిలీ కిట్లు, మొబైల్ ఫోన్లు, వీల్ చెయర్లు, వినికిడి యంత్రాలు, ఇతర అవసరమైన ఉపకరణాలు ఉన్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, సిఎంఓ డాక్టర్ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీక్, సిఆర్‌పిలు, ఐఈఆర్‌పిలు, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి




## పేద ప్రజలపై అధిక భారం మోపుతున్న మోదీ

### పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి* సిపిఐ మండల కార్యదర్శి మహేందర్



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజలపై ధరలు పెంచుతూ అధిక భారం మోపుతున్నారని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనిసిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం రోజు రోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడంతో నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయన్నారు. దీంతో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను రూ.993 పెంచడంతో, రూ.3100కు చేరుకుందన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్‌పై రూ.యాభై పెంచడం, పెట్రోల్, డీజిల్ లీటరుపై మూడు రూపాయలు పెంచడం జరిగిందన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతుందని అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు గణపురం లక్ష్మ ణ్, పేరబోయిన కిరణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి మల్లయ్య, ఆర్. యాకయ్య, తొట్టె కుమార్, పనికర కుమార్, వి.వెంకన్న, ఎన్.మహేందర్, రాజు, వీరన్న, జంగయ్య, రమేశ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను వెంటాడుతున్న వాన భయం

## టార్పాలిన్లు లేక బిక్కుబిక్కుమంటున్న మొక్కజొన్న రైతులు



**ప్రజాపక్షం/గూడూరు;** ఆరుకాలం శ్రమించి పండించిన పంటను కాపాడుకోవాలా..లేక అకాల వర్షాలకు వదిలేయాలా అన్న ఆందోళనలో జిల్లాలోని మొక్కజొన్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్న ,ధాన్యం ఎప్పుడు వర్షానికి తడుస్తుందోనన్న భయంతో రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.నైరుతి రుతుపవనాలు త్వరలో కేరళను తాకనున్నాయని తెలంగాణలో తెలిపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో రైతుల్లో మరింత ఆందోళన నులకొంది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో ఎప్పుడైనా వర్షాలు పడే పరిస్థితి ఉండటంతో రైతులు తమ పంటను రక్షించుకునేందుకు టార్పాలిన్లు కోసం ఎదురుచూస్తున్నారు.గతంలో ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై టర్పాలిన్లు అందించేది. అయితే 2018 తర్వాత ఈ పంపిణీ పూర్తిగా నిలిచిపోవడంతో రైతులు మార్కెట్ ధరలకు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒక టార్పాలిన్ ధర రూ 2500 వరకు ఉండటంతో చిన్న సన్నకారు రైతులకు అది భారంగా మారింది. చాలామంది రైతులు అద్దెకు టార్పాలిన్లు తెచ్చుకుని పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల మొక్కజోన్న నిల్వ ఉండగా పంట నాణ్యత దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడులు రవాణా ఖర్చులు కూలీల భారం వల్ల నష్టాల్లో ఉన్న రైతులకు ఈ పరిస్థితి మరింత కష్టాలను తెచ్చిపెడుతోందని అంటున్నారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని కొనుగోలు కేంద్రాల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని రక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు పండించిన ప్రతి గింజను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు సృష్టం చేస్తున్నారు.

## మహిళలు చైన్ స్నాచింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/గూడూరు;** ఇటీవల వరంగల్ జిల్లా పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గూడూరు మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి గిరిధర్ రెడ్డి సూచించారు. బంగారం ధరలు అధికంగా ఉండంతో అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు యువత గ్రామ ప్రజలు కలిసి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా రాత్రివేళ బయట నిద్రించే వారు తమ బంగారు అభరణాలను సురక్షితంగా భద్రపరుచుకోవాలని సూచించారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు.ప్రతి గ్రామంలో గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీ నిర్వహించాలని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు రహదారులు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాపై అవగాహనపెంచేందుకుడప్పుసాటింపు ద్వారాప్రచారంనిర్వహించాలనిపేర్కొన్నారు.

## బారులు తీరిన మొక్కజొన్న ట్రాక్టర్లు...



**ప్రజాపక్షం/తొర్రూరు :** కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు రోజుల తరబడి మార్కెట్ యార్డు, పిఎసిఎస్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోళ్లు ఆలస్యంగా సాగడం, దిగుమతుల ప్రక్రియ మందగించడం వల్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. శనివారం తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద మొక్కజొన్న బస్తాలతో భారీ సంఖ్యలో ట్రాక్టర్లు క్యూ లైన్లలో నిలిచిపోయాయి. గత రెండు రోజులుగా భారీ సంఖ్యలో ట్రాక్టర్లు అన్నారం రోడ్డులోని పిఎసిఎస్ కార్యాలయం పరిసరాల్లోనే నిలిచి ఉండగా, రైతులు రోడ్లపైనే రాత్రింబవళ్లు గడుపుతున్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ మొక్కజొన్నను తీసుకొచ్చినా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కాంటాలు జరగడం లేదన్నారు. కొనుగోళ్లలో జాప్యంపై పలుమార్లు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించిన తరువాత ఇటీవల మూడు రోజులుగా కొంత మేర కాంటాలు ప్రారంభమైనప్పటికీ లోడింగ్, దిగుమతుల ప్రక్రియ నత్తనడకన సాగుతోందని ఆరోపిస్తున్నారు. మొక్కజొన్న బస్తాలను ట్రాక్టర్లలో లోడ్ చేసి పిఎసిఎస్ కేంద్రానికి తరలించినప్పటికీ వెంటనే దిగుమతులు చేపట్టకపోవడంతో రైతులు ట్రాక్టర్లను రోడ్లపైనే నిలిపి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఎండలు తీవ్రంగా ఉండటంతో రైతులు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లు రోజుల తరబడి నిలిచిపోవడంతో వాహన యజమానులు అదనపు కిరాయిని రైతులపై మోపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, తగిన సిబ్బంది, హమాలీలు, రవాణ వాహనాలు అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఉద్యమకారులను మభ్యపెట్టి మోసం చేస్తున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/తొర్రూరు :** రెండున్నర ఏళ్లుగా ఉద్యమకారులను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మాజీ తెలంగాణ జెఏసికో కన్వీనర్, మాజీ జెడ్పిటిసి మం గళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జూన్ 2లోగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన సబ్ కమిటీ పేరుతో మరోసారి మోసం చేయాలని చూస్తోందన్నారు. 500ల గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఉద్యమకారులందరికి నెలకు రూ.25వేల గౌరవ వేతనంగా పెన్షన్ అందించి ఆదుకోవాలన్నారు. అమరవీరుల త్యాగాలను అవమానించొవద్దు అని అన్నారు. ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలు నేటికి రోడ్డు పడి న్యాయం కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. వెంటనే ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, వారిపై ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఉద్యమం కోసం చదువులు, ఉద్యోగాలు వదిలేసి రోడ్డున పడ్డ నిరుద్యోగులకు త్యాగధనుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా దెబ్బతిన్న ఆర్టిసిబస్సు



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఆర్‌టిసిబస్టాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బస్సు స్వల్పంగా దెబ్బతింది వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రలోనిఆర్ టిసిబస్ స్టేషన్‌లో శనివారం ఉదయం హనుమకొండ నుండి భద్రాచలం వెళ్లున్న ఎక్స్‌ప్రెస్ బస్సు గూడూరు బస్టాండ్‌లో ఆగి ఉండగా పల్లె వెలుగు బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎక్స్‌ప్రెస్ బస్సు వెనుక అద్దం పగిలిపోగా బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణమంతా మట్టితో దుమ్ముతో గుంతలు ఉండడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయనిస్థానికులుఆరోపిస్తున్నారు.

## డెంగీ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ డెంగీ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు .ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని, డెంగీ వ్యాధి సోకిన 60శాతం వ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒడాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిపిఎంఒ వాల్య, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఇఒ తోట శ్రీనివాస్, హెల్త్ సుపెర్వైజర్ ఫహీముద్దీన్, కౌన్సిలర్ రమేశ్ మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ అసమర్ధ పాలన , ఆర్థిక విధానాల వల్లే ధరల పెంపు

**ప్రజాపక్షం/కురవి ;** మోదీఅసమర్ధ ఆర్థిక విధాన పాలన పలితమే పెట్రోల్ డిజిల్ గ్యాస్ సిఎన్‌జి ధరల పెంపు నిర్ణయమని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని సిపిఐ రాష్ట కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో శనివారం గుడి సెంటర్ వద్ద పెంచిన ధరలపై ఆటోకి తాళ్లుకట్టి గుంజుతూ వినూత్నంగా నిరసన తెలిపిన సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోదీ తన పదమూడేళ్ల పాలనలో పేదప్రజలకు చేసింది ఏమీలేదని పైగా పేదలకు మరింత తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురుకునే విదంగా తన పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు.మరో వైపు అంబానీ, అదాని లాంటి కార్పొరేటర్లకు లక్షల కోట్ల ప్రజా ధనాన్ని రుణమాఫీల పేరుతో లాభం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అన్నిరకాల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని పరిస్థితులు కడుపునిండా తినలేని స్థితి దాపురించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థికంగా పేదలను ఆదుకోవలసిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ చర్యలు చేపట్టక పోగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వలన రవాణా రంగంతో పాటు అన్ని సరుకుల పై ప్రభావం పడి ధరలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర సమ్మయ్య,తురక రమేష్,బుడమ వెంకన్న,కన్నె వెంకన్న,దూదికట్లసారయ్య,టి.రమేష్ బాబు, ఉదయ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు సహకరించాలని ములుగు జిల్లా టియుడబ్ల్యుజె(ఐజెయు) సహాయ కార్యదర్శి అలుగొండ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారందరికి ఇప్పటి వరకు కూడా ఇండ్ల స్థలాలు రాలేదని, అలాగే వర్కింగ్‌లో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ వచ్చే విధంగా అడ్మిటేషన్ కమిటీ సభ్యులు చేయాలని వారు అన్నారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరు నిజాలను నిర్భయంగా వార్తలు రాసే వారే జర్నలిస్టులని చెప్పుకోవచ్చు. అందువలన జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు సమస్యల కొరకు పోరాడాలని కలిసికట్టుగా పనిచేసి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టడంపై హర్షం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**తెలంగాణా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే విధంగా కమిటీ వేయడం హర్షీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి అయ్యూబొద్దీన్,మండల కార్యదర్శి కలికోట దవేందర్,మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్,జిల్లా అధికార ప్రతినిధి అక్రమొద్దీన్, సభ్యుడు మేసినేని వెంకటేశ్వర్ రావు శనివారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి ఐటి పరిశ్రమల శాఖ శ్రీధర్ బాబు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ సాధనకు ఉద్యమకారులు చేసిన కృషిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కమిటీ వేస్తూ ప్రత్యేక జిఓ జారీ చేయడం హర్షనీయమని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యమకారులను ఏకం చేసి రాష్ట్ర గుర్తింపు పొందేలా కృషి చేసిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌కు ఉద్యమాభినందలను తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటుచేయడం హర్షణీయం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటుచేయడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాములు దేవ్ సింగ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో హామీల అమలులో భాగంగా ఈ కమిటీని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. చైర్మన్‌గా కేశవరావును, సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంజిరావు, దండయ్య, సోమయ్య, యాకయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి : డిసిపి

ప్రజాపక్షం/జనగామ : ముస్లింలు రాబోయే బక్రీద్‌ను సామరస్యం, శాంతియుతంగా జరుపుకోవాలని జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ ముస్లింలకు సూచించారు. శనివారం జనగామ సర్కిల్ కార్యాలయంలో సిఐ సత్యనారాయణరెడ్డితో కలిసి ముస్లింలతో చర్చించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ జంతు బలిని చట్టాలకు లోబడి జరిగే విధంగా చూడాలన్నారు. జంతువుల రవాణాలో అక్రమాలు జరగకూడదని, ఎట్టి పరిస్థితిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొద్దన్నారు. చట్ట ఉల్లంగన జరిగితే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి అతీతులం కాదని, అందరం చట్ట ప్రకారమే నడుచుకోవాలనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. బక్రీద్ సందర్భంగా శాంతియుత వాతావరణానికి పోలీస్ సహకారం అందిస్తుందన్నారు.

## నెక్కొండలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ పట్టణానికి చెందిన నాగపోగుల వరుణ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.57 వేల చెక్కును శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ అందజేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని, లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదునూరి శివాజీ, ఈదునూరి బిక్షపతి, ఈదునూరి సురేష్, సన్నీ, నాగపోగుల సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

ప్రజాపక్షం/నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెంశ్రీ లక్ష్మీ రామానంద్, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిని బి రాజమణి అధ్యక్షతన నిర్వహించారు.ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం ఆధారిత జీవనానికి దోహదపడే విధంగా రిట్రోఫిటెడ్ మోటార్ వాహనాలు 20, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ 1, 1 ట్యాబ్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్, జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్, దివ్యాంగుల కమిటీ సభ్యులు, లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొదుపు మాకు కొత్త కాదు...




ప్రజాపక్షం/నెక్కొండ:దేశంలో పెరుగుతున్న ఆర్థిక భారం, ఇంధన పొదుపు పేరుతో ప్రజలకు ఇచ్చే సూచనలు, మరోవైపు పాలకుల ఆడంబర జీవనశైలిపై సహజ కవి రాపాక శ్రీనివాస్ తన కలంతో ఘాటైన ప్రశ్నలు సంధించారు. పొదుపు మాకు కొత్త కాదు అనే కవిత ద్వారా భారతీయుల సంప్రదాయ జీవన విధానం, భవిష్యత్తు కోసం దాచుకునే సంస్కృతి, పేదల పట్ల సమాజం చూపిన మానవత్వాన్ని గుర్తు చేశారు. వండేటప్పుడు పిడికెడు బియ్యం, తినేటప్పుడు ముక్కెడు అన్నం రేపటి కోసం దాచుకునే భారతీయ కుటుంబ వ్యవస్థను కవి ప్రస్తావిస్తూ, కరువు కాలాల్లోనూ, వ్యాధుల విపత్తుల సమయంలోనూ ప్రజల ఆకలి తీర్చిన దేశ చరిత్రను ఆవిష్కరించారు. దేవాలయాల గర్భగుడుల్లో సంపదను భవిష్యత్ తరాల కోసం భద్రపరిచిన భారతీయ సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ ఇది నిజమైన పొదుపు సంస్కృతి అని పేర్కొన్నారు. అదే సమయంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు తగ్గిపోతున్నాయని చెబుతూ ప్రజలకు బంగారం కొనవద్దని సూచించే ప్రభుత్వాలు,తమ ప్రోటోకాల్ ఖర్చులు, మంత్రుల భారీ వేతనాలు, విదేశీ అధ్యయన యాత్రలు, కాన్వాయిల ఆడంబరాలను తగ్గించాలనే సందేశాన్ని కవి బలంగా వినిపించారు. ఇంధన పొదుపు కోసం ప్రజలకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట వినియోగాన్ని సూచించే నాయకులు తామే ప్రభుత్వ రవాణాను వినియోగిస్తే ఆదర్శంగా నిలుస్తారని, అలాగే ప్రయివేట్ కార్పొరేట్ ఆసుపత్రుల కంటే కమ్యూనిటీ ఆసుపత్రులను ఆశ్రయిస్తే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని కవితలో పేర్కొన్నారు. ఫోటో ఫోజుల కోసం చేసే ప్రచారాల కంటే, భవిష్యత్ తరాల కోసం సంపదను, విలువలను దాచిపెట్టే దార్శనిక భారత నిర్మాణమే నిజమైన పొదుపు భావన అని సహజ కవి రాపాక శ్రీనివాస్ తన కవిత ద్వారా స్పష్టం చేశారు. ఈ కవిత ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారి, ప్రజాల్లో ఆలోచన రేకెత్తిస్తోంది.

## కెసిఆర్ పాలనలో దగాపడ్డ ఉద్యమకారులు

ప్రజాపక్షం/ నర్సంపేట : తెలంగాణ ఉద్యమకారుల సేవలను అధికారికంగా గుర్తించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కె కేశవరావు నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించడం, ఈ మేరకు జిఒనెంబర్ 679 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటాల ఆకాంక్షలను, తెలంగాణ అమరవీరుల స్వప్నం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. నాటి ముఖ్యమంత్రి కుటుంబ పాలనతో అవినీతి సొమ్ముతో అందలమెక్కి, తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం, గుర్తింపు లేకుండా తీరని అన్యాయం చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1400 మంది విద్యార్థులు, యువకులు అమరులైతే, అమరవీరుల కుటుంబాలను ఆదుకోని చేతులు దులుపుకున్న ఉద్యమ ద్రోహి కెసిఆర్ అని దుయ్యబట్టారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఉద్యమకారులను అధికారికంగా గుర్తించుటకు ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె కేశవరావు చైర్మన్ గా సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలను నియమించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు సూచిక అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం కొందరు ప్రాణ త్యాగం చేయగా, మరికొందరు ఆత్మ బలిదానం చేసుకొని బ్రతికి ఉన్న వీరులుగా శారీరక వైకల్యానికి గురి అయ్యారు, పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యం లో వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించుటకు జిఒనెంబర్ 679 జారీ చేయడంతో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం నిలదొక్కుకుంటుందని, ఉద్యమకారుల గుర్తింపు పై స్పష్టమైన ప్రమాణాలను, రూపొందించడం కోసం అధికారుల సలహాలు, సమావేశాలతో పాటు కిందిస్థాయి వ్యక్తుల సలహాలను కూడా కమిటీ తీసుకుంటుందని ప్రకటించడంతోకాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత చాటుకుందని, కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అన్నారు.

## పెట్రోల్, డిజిల్ ధరల పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/ఖిలావరంగల్:దేశంలో, రాష్ట్రంలో పెట్రోల్, డిజిల్ రేట్లను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజలపై పెనుభారం మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై బిఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ పరిధిలో గల వివేకానంద జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాయి. వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్‌ఏ నన్నపనేని నరేందర్ నాయకత్వంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సామాన్యుడిపై భారం మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నశించాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేనన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 12 ఏళ్లలో రూ.43 లక్షల కోట్ల దోపిడి ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డిజిల్ రేట్లు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, సామాన్య ప్రజలు పాల్గొని తమ నిరసనను తెలిపారు.

## షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/నర్సంపేట : మహిళల మరియు బాలికల సంరక్షణ కొరకు షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట షీ టీమ్స్ ఎస్సై స్వాతి అన్నారు. నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాల ఆవరణంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్, ప్రతిభా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా, మహిళలపై హింసకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా షీటీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కుటుంబం నుంచి మొదలుకొని అన్నిచోట్ల మహిళలని, ఆడపిల్లల్ని వేధించే వారి సంఖ్య పెరిగిందని, ముఖ్యంగా ఇది భౌతికంగా, ఆన్‌లైన్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎక్కువ జరుగుతుందని ఎవరైనా తెలిసిన వారు గాని తెలియని వ్యక్తులు గాని మహిళలని లేదా పిల్లల్ని వేధించినట్లయితే చట్టరీత్యా వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎవరైనా బాధిత మహిళలు నేరుగా మీకు జరిగిన ఇబ్బందిని రిపోర్ట్ చేయడానికి షీ టీమ్స్ సంప్రదించవచ్చని మీ వివరాలను గోప్యంగా ఉంచి, దానికి కారణమైన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని సూచించారు.అనంతరం నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పెండెంశ్రీ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా పనిచేసే చోట్ల వేధింపులకు గురవుతున్నారని మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని, కావున బాధిత మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ జూలూరి రోజా రాణి, శ్రీరామోజీ రోజా రాణి, వేల్పుల శ్రీలత, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్, సిస్టర్, సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణా, శ్రీకాంత్, ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ కార్యదర్శి ప్రభాకర్, వెంకటస్వామి తదితరులతో పాటు సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/జనగామ:జూన్ 24 నుండి జులై 25వరకు జరిగే ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బెన్షా లోమ్‌తో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 24 నుండి జులై 25 వరకు బిఎల్‌ఒలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా విరవాలు సేకరించాలన్నారు. జూన్ 15 నుండి 22 వరకు ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రారంభానికి ప్రణాళిక బద్దంగా సిద్ధంగా ఉండాలన్నారు. విఐసి, వివిఐసి ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫారం 6, 7,8 ద్వార వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల విరాలు ధృవీకరించి తొలగించాలన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తూ సమావేశాల మినిట్స్‌ను భద్రపర్చాలన్నారు. ఒకే కుటుంబం సభ్యుల పేర్లుకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ గోపిరాం, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తింపు

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల తెలంగాణ ఉద్యమకారుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో మండలాధ్యక్షుడు కొత్త సంపత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు జిఒ నంబర్ 679 జారీ చేయడాన్ని ఉద్యమకారులు స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ అధ్యక్షుడిగా కేశవరావు, సభ్యులుగా పొన్నం ప్రభాకర్, ఎం కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్‌రెడ్డి, తదితరులు నియమించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు స్వయం ఉపాధి కోసం రుణ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అల్లి యాదగిరి, జిల్లా నాయకులు పరకాల బిక్షపతి, కందిక వెంకన్న, మాదాసు యాకయ్య, కోరుకొండ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/ఖిలావరంగల్:తెలంగాణ ఉద్యమకారుల కొరకు ప్రత్యేక కమిటీ, జిఒ నెంబర్ 679 విడుదల చేసిన సందర్భంగా శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ నందు తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డికి కొండా దంపతులకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుడు యెలుగం సత్యనారాయణ, సామంతుల శ్రీనివాస్, కొక్కుల సతీష్, మోతిలాల్ నాయక్, పగడాల సతీష్, అచ్చ వినోద్, దౌడు విజయరావ్, సిలువేరు నగేష్, గణిపాక క్రాంతి, సంగరాబోయిన చందర్, కలకోట భాస్కరచారి, గోల్కొండ ఉపేంద్ర, మైస మొగిలి, ఎండి రహీమ్, కొలిపాక శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన మందాపూర్ శనేశ్వరాలయం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** శనివారం రోజున అమావాస్య కలసి రావడంతో ఈ యొక్క ప్రత్యేకమైన శని అమావాస్య రోజును పురస్కరించుకొని కొండాపూర్ మండలం శనేశ్వరాలయానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శని గ్రహ దోషాలను నివారించుకునేందుకు భక్తులు శనిదేవునికి నువ్వుల నూనెతో తైలాభిషేకం , శని నివారణకై ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో వివిధ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. శనివారం ప్రపంచ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ లింబాద్రి, దర్భారం వైద్యులు వైశాలితో పాటు కౌన్సిలర్లు పుట్టి సందీప్, దేవుని రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి, దాకి స్వామి, చింతల యాదగిరి ఎండి గౌస్, పిట్ల ప్రకాష్ తొంటవాలి యాదగిరి, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

*** సమాచారం ఇవ్వలేదని సూపరిండెంట్‌పై కౌన్సిలర్ల ఆగ్రహం.....**

ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చేపట్టే అవగాహన ర్యాలీకి ప్రజాప్రతినిధులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని స్థానిక కౌన్సిలర్లు సూపరిండెంట్ లింబాద్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం.. తల్లీ, బిడ్డ క్షేమం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** అంబులెన్స్‌లోనే గర్భిణీ ప్రసవమైన ఘటన శివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది. పోతులబొగుడ గ్రామానికి చెందిన దివ్యకు అకస్మాతుగా పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీని ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలో నొప్పులు తీవ్రం కావడంతో ఈఎంటీ సాయికుమార్ అప్రమత్తంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా నార్మల్ డెలివరి నిర్వహించారు. అనంతరం తల్లి, శిశువును నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇద్దరూ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో సేవలందించిన సిబ్బందిని పలువురు ప్రశంసించారు.

# సాధికారత కమిటీలో ఎంపి కావ్యకు చోటు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దేశవ్యాప్తంగా మహిళ హక్కులు, సంక్షేమం, సాధికారతకు సంబంధించిన అంశాలపై కీలక సూచనలు చేసే పార్లమెంటరీ మహిళా సాధికారత స్థాయి కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సభ్యురాలిగా నియమితులయ్యారు. లోక్‌సభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రతిష్ఠాత్మక కమిటీకి సీనియర్ పార్లమెంటేరియన్ పురందేశ్వరి అధ్యక్షత వహించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన మహిళా ఎంపీలు కమిటీలో సభ్యులుగా కొనసాగనున్నారు.మహిళల భద్రత, విద్య, ఆర్థిక స్వావలంబన, ఉద్యోగావకాశాలు, లింగ సమానత్వం, సామాజిక రక్షణ తదితర అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి సూచనలు చేయనుంది. మహిళా సాధికారత కోసం అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రభావాన్ని సమీక్షించడంతో పాటు మహిళల ప్రాతినిధ్యం పెంపు, విధానాల సమర్థ అమలు, మహిళా హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించనుంది.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యకు ఈ కీలక కమిటీలో చోటు దక్కడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. మహిళా సమస్యలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ఉన్న అవగాహన, సామాజిక అంశాలపై చూపుతున్న చొరవ దృష్ట్యా కమిటీలో ఎంపీ డా.కడియం కావ్య సేవలు కీలకంగా ఉండనున్నాయి.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సాధికారత, భద్రత, ఆర్థిక పురోగతికి సంబంధించిన అంశాలను కమిటీలో బలంగా ప్రస్తావిస్తానన్నారు. మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం మరింత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ, ముఖ్యంగా వరంగల్ ప్రాంత మహిళల సమస్యలు, అవసరాలను జాతీయ స్థాయిలో ప్రస్తావించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా తన వంతు కృషి కొనసాగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ఈ నెల 18న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్‌సైజ్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** రెవెన్యూ, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక, మున్సిపల్, తదితర శాఖల సమన్వయంతో ఈనెల 18న నిర్వహించనున్న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వివిధ శాఖలు సమన్వయంతో తక్షణ రక్షణ, సహాయక చర్యలు ఎలా చేపడతాయో ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హనుమకొండ నగర పరిధిలోని టీవీఎన్‌జీవోస్ కాలనీ ఫేజ్2, వివేక్‌నగర్, సమ్మయ్యనగర్, ప్రగతినగర్, గోపాలపూర్, టీవీ టవర్ కాలనీ, యూపీహెచ్‌సీ లస్కర్‌సింగారం ప్రాంతాల్లో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.వరద ముంపు పరిస్థితుల్లో కాలనీల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల ఏర్పాటు, బాధితులకు వైద్య సేవలు, తాగునీరు, భోజనం, ఫ్యాన్లు తదితర సౌకర్యాలు కల్పించే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన వాహనాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రభుత్వం చేపట్టే రక్షణ చర్యలపై స్థానికులకు వివరించాలని తెలిపారు. బల్దియా స్వచ్ఛ ఆటోల ద్వారా ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ఏడు ప్రాంతాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎండి. ఆయూబ్ అలీ, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి రవి, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ నాగరాజు, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి

### చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.శనివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో "ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థినులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను, చిత్రలేఖనాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులు ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కేజీబీవీల్లో ఆర్ట్, క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ అందించేందుకు వృత్తి నిపుణులైన ఇన్‌స్ట్రక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇది మంచి అవకాశమని చెప్పారు.విద్య అంటే కేవలం పుస్తకాలు చదివి మంచి మార్కులు, ర్యాంకులు సాధించడం మాత్రమే కాదని, విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సంగీతం, నృత్యం వంటి కళల ద్వారా విద్యార్థుల మేధస్సు అభివృద్ధి చెందుతుందని శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఉపయోగంలో లేని వస్తువులను పునర్వినియోగం చేసి వినూత్న క్రాఫ్ట్ ఉత్పత్తులను తయారు చేయడం పట్ల విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ బాలభవన్ విద్యార్థులు "ఏకదంతాయ వక్రతుండాయ" గీతానికి, జయగిరి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు బంజారా గీతానికి చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, జీసీఈఓ సునీత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### కలెక్టర్ ప్రతిమాసింగ్

**ప్రజాపక్షం/రామాయంపేట :** రైతుల దాన్యాన్ని సమయానికి తూకం వేసి త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని అక్కన్నపేట గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా టోకెన్ విధానం అమలులో ఉందా..? అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని సూచించారు. కేంద్రాల్లో గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా..అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రకాళి రైస్‌మిల్‌కు చేరుకున్న కలెక్టర్ లారీల అన్‌లోడింగ్ ఎందుకు తక్కువ అవుతుందని మిల్లర్లను ప్రశ్నించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో లక్షా 32వేల 9వందల 92 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేశామని, మరో 50వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 533 కేంద్రాల్లో 519 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేశామని, దాన్యం తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించాలని సూచించారు. ఎక్కువ సేపు రైతులు వేచిఉండే పరిస్థితి రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ డిఎం అభిషేక్, ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ రజని, ఎంపీడీవో షాజిలోద్దీన్, డిప్యూటి తహశీల్దార్ నవీన్, ఆర్ఐలు గౌస్, గోపి, కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు అక్కన్నపేట సర్పంచు బిక్కయ్యగారి యాదగిరి, ఉప సర్పంచు ఎస్ఎం ప్రసా ద్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాంగణానికే పరిమితమైన డెంగీ అవగాహన ర్యాలీ..!

**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రజలను రోగాల బారి నుండి రక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ...కేవలం కాగితాల్లో లెక్కలు, పత్రికల్లో ఫోటోలకే పరిమితమవుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో చైతన్యం తేవడానికి నిర్వహించాల్సిన అవగాహన ర్యాలీని శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) వైద్య సిబ్బంది కేవలం మమ: అనిపించి చేతులు దులుపుకున్నారు. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉంది. కానీ శనివారం నాటి ర్యాలీ మాత్రం ఆసుపత్రి కాంపౌండ్ దాటి బయటకు రాలేదు. ఆసుపత్రి ప్రాంగణంలోనే బ్యానర్ పట్టుకొని నాలుగు అడుగులు వేసి ఫోటోలకు ఫోజులిచ్చి ర్యాలీ ముగిసిందనిపించారు. వైద్య సిబ్బంది వ్యవహరించిన తీరుపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం కంటే పత్రికల్లో వార్తలు వస్తే చాలు...అధికారుల వద్ద మార్కులు కొట్టేయచ్చనే స్వార్థంతో ఈ తరహా ఫోటో షూట్ ర్యాలీలు చేపడుతున్నారని మండిపడుతున్నారు. ఇంతటి ముఖ్యమైన రోజున బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సిహెచ్‌సి వైద్యులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డెంగీ దినోత్సవ అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/ పెద్ద శంకరంపేట :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షఫియోద్దీన్, స్థానిక సర్పంచ్ జంగం రేణుక, నేతృత్వంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాధి ఎడేస్ ఈజిప్ట్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ దోమల ఉత్పత్తిని పూర్తిగా అరికట్టవచ్చని స్పష్టం చేశారు. ప్రతి శనివారం డ్రై డే గా పాటించి ఇళ్లల్లో ఎక్కడ నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల రోడ్లపై ఎక్కడ ముడుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పగిలిన కుండాలు, ఇళ్ల పరిసరాల్లో పడేయకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

### కూలీల ఇబ్బందులను తొలగించాలి

### బికేఎంయూ జిల్లా కార్యదర్శి

### కర్రె లక్ష్మణ్ డిమాండ్

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా గ్రామీణ పేదల కొనుగోలు శక్తిని ఎంతో కొంత పెంచినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రూపుమాపే ప్రయత్నంలో భాగంగా కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నదని, వచ్చే ఈ కొత్త చట్టం పేదలకు ఉపాధిని దూరం చేసేది గానే ఉండబోతుందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా నాయకత్వం అభిప్రాయపడింది. దశాబ్దాలుగా పేదలు చేసిన పోరాటం లో భాగంగా, వామపక్ష పార్టీల సహకారంతో వచ్చినటువంటి ఈ విప్లవాత్మకమైన చట్టాన్ని ఎప్పుడెప్పుడు రద్దు చేద్దామా అని అదను కోసం చూస్తున్న బిజెపి తను మూడోసారి అధికారంలోకి రాగానే చట్టాన్ని తొలగించడానికి తద్వారా పేదలకు ఉపశమనంగా ఉన్నటువంటి అవకాశాన్ని ఊడదీయడానికే పూనుకున్నదని, ఇది అత్యంత హేయమైన చర్య అని సంఘం జిల్లా అధ్యక్షులు మునిగొండ బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్ లు అన్నారు.శనివారం ఎలుకతుర్తి మండలం లోని దామెర, చింతలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం స్థానిక భాద్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరుతెన్నులను కూలీల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు ఎర్రటి ఎండలో చేస్తున్న పనికి సరైన కూలీ గిట్టడం లేదని, పనిచేసే చోట నీడ, మంచినీటి వసతులు అసలే లేక అల్లాడుతున్నామని సంఘ నాయకులకు తెలియజేశారు. ప్రభుత్వం చెప్పిన దినకూలి రూ. 362 ఎక్కడ కూలీలకు దక్కడం లేదని, ఏ గ్రామంలోనూ 300 రూపాయలకు మించి దిన కూలి పడనందున కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని కూలీలు వాపోయారు. సమ్మర్ అలావెన్సులతోపాటు ఇతర అలవెన్స్లు కూలీలకు దక్కడం లేదని ఈ సందర్భంగా సంఘం నాయకుల దృష్టికి వచ్చింది. పని అడిగిన కూలీలకు అందుబాటులో పనులు లేవని చెబుతున్నారని ఈ సందర్భంగా నాయకులకు కూలీలు తెలియజేశారు.ఈ పరిస్థితులలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించడమే కాకుండా, మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత సీజన్ లో జరుగుతున్న పనుల్లో కూలీలకు కలుగుతున్న అసౌకర్యాలను పరిష్కరించాలని, సమ్మర్ అలవెన్సులు కలుపుకొని కనీస వేతనం అమలయ్యేలా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు.ఉపాధి హామీ సమస్యలపై గ్రామీణ పేదలని సమీకరించి రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఊటుకూరు రాములు, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, నాయకులు తండ మొన్డయ్య తదితరులతోపాటు కూలీలు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి ప్రశంశా పత్రం



**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆద్వర్యంలో రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యార్థులు వివిధ పాఠశాలలో అధ్యధికంగా హాజరు శాతం ఉన్న 10 మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయి ప్రశంశా పత్రాన్ని శనివారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నరెడ్డి మానవవనరుల విద్యాకేంద్రంలో తెలంగాణ విద్యాశాఖ గౌరవ సలహాదారు కె కేశవ రావు,విద్యాశాఖ సెక్రెటరి శ్రీమతి యోగితా రాణా ఐఎఎస్,ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి దేవసేన ఐఎఎస్,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ నవీన్ నికోలస్ లచేతులమీదుగా ప్రశంశా పత్రాన్ని అందించేక్రమంలో హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామంలోని ఎపిపిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని గుండం సాయిరాగ్ని ఎంపిక కాగా ప్రశంశా పత్రాన్ని అందుకోవడం వేలేరు మండల వద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలింగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయి విద్యార్థులకు అధ్యధికంగా హాజరు శాతం కలిగిన విద్యార్థులకు ప్రశంశా పత్రం అందించడంలో బాగంగా మన వేలేరు మండలానికి చెందిన గుండం సాయిరాగ్ని కూడా జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం సంతోషిందగ్గవిషయంగా భావించడం జరుగుతోందని అలాగే పీచర జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీదేవి,ఎపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డ కొమురెల్లి,గ్రామసర్పంచ్ వెన్నం రమాదేవిసంపత్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** కొనుగోలు అయిన ధాన్యంను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో సోలిపురం గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఏపీఎం నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించండి



### బికే ఎంయు మాజీ జాతీయ కార్యదర్శి మోతె లింగారెడ్డి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ప్రపంచాన్ని శాసించాలని దుష్ట తలంపుతో అమెరికా సామ్రాజ్యవాద యుద్ధకాంక్షతో ఇరాన్ పై యుద్ధం చేయడం ఇజ్రాయిల్ కు యుద్ధ సహకారాన్ని అందించడం వలన ప్రపంచం ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలోకి నెట్టబడిందని బికేఎంయు జాతీయ మాజీ కార్యదర్శి మోతె లింగారెడ్డి తెలిపారు. శనివారం అసంపర్తి మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ముందు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరల పెంపుదలను నిరసిస్తూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం మోతే లింగారెడ్డి మాట్లాడుతూ అన్యాయుధాల నేపం పేరుతో అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న అధర్మయుద్ధం వలన దేశంలో 100 కోట్ల మంది తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితుల్లో సంపన్న వర్గాలపై పన్ను విధించి సామాన్య ప్రజల్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఇంధన ధరలు పెరగడం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు సతమతం అవుతారని కేంద్ర పాలకులపై ధ్వజమెత్తారు. ధరల పెరుగుదలకు మూల కారణమైన అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధ చర్యల్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి, మండల సిపిఐ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య, ముజిగ అజయ్, ఎర్రకోర్నేలు, దేవన్నపేట కల్వచర్ల వెంకటేశ్వర్లు, షేక్ బాబు, పెళ్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వన ప్రేమికుడు సమ్మయ్యకు అభినందనలు తెలిపిన డ్యాగల



**ప్రజాపక్షం/నెక్కొండ :** మండల కేంద్రంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యను బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్న సమ్మయ్యకు 2026 సంవత్సరానికి గాను లూసియానా యూనివర్సిటీ(అమెరికా) హరిత మిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండ్రపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య స్వంత ఖర్చులతో మండల వ్యాప్తంగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అంతర్జాతీయ అవార్డు రావడం నెక్కొండ మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు.

## డెంగీ లక్షణాలను తొలిదశలోనే నిర్మూలించాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** డెంగీ వ్యాధి లక్షణాలను తొలిదశలోనే గుర్తించి పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం పురస్కరించుకొని ఐడిఓసి జిల్లా వైద్య శాఖ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిఎంహెచ్ఓ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నిర్మూళన కార్యక్రమంలో భాగంగా సిబ్బంది దోమలు వృద్ధి చెందే నీటి నిల్వ ప్రదేశాలు ముందస్తుగా గుర్తించినట్లయితే లార్వాదశలోనే వృద్ధి చెందకుండ నిర్మూలించినట్లయితే దోమలు కుట్టకుండ కాపాడవచ్చన్నారు. దీంతో దొమలు ద్వారా వచ్చే డెంగీ, మలేరియా, చికెన్ గున్యా. ఫైలేరియా, మొదలగు వ్యాధుల గురించి ప్రజలను పూర్తిగా రక్షించవచ్చునన్నారు. దీంతో డెంగీ రహిత జిల్లా మార్చవచ్చునన్నారు. డెంగ్యూ వ్యాధినివారణతు అవసరమగు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే డెంగీ నివారణలో భాగంగా సిద్దిపేట బస్తిదవఖానల్లో డెంగీ నివారణ అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్ మీడియా అధికారి నవీన్ రాజ్. సోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరుస దొంగతనాలు..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని చీలాపూర్,రేగులపల్లి గ్రామాల్లో అర్ధరాత్రి సమయంలో మహిళల మెడలో నుండి బంగారు పుస్తెల తాళ్లు ఎత్తుకొని వెళ్ళిన సంఘటన మండలంలో శనివారం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చీలాపూర్ గ్రామానికి చెందిన కొత్తపేట తారవ్వ అనే మహిళ తన ఇంటి ఆరుబయట కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న పుస్తెల తా డును గుంజేందుకు ప్రయత్నించగా కేకలు వేయడంతో కు టుంబ సభ్యులు మేల్కొవడంతో దుండగులు అక్కడి నుండి పారిపోవడంతో అపహరణకు గురి కాలేదు. అనంతరం రే గులపల్లి గ్రామానికి చెందిన భూపతి లాస్య అనే మహిళ ఇంటి బయట నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించుకోని పోయినట్లు తెలిపారు. భాధితు లు ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తక్షనమే స్థానిక పోలీస్టేషన్ కు తెలపాలని లేదా 100కు డయల్ చేయాలని సూచించా రు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...పలువురికి గాయాలు

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** జనగామ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోలిపురం గ్రామానికి చెందిన అల్ల రామ్ చరణ్ (16) తన తల్లి తారమ్మ, అక్క సాత్విక, మేన కోడలు ప్రియాన్సీ, అల్లుడు రిషిని బైక్‌పై నర్సాయపల్లికి తీసుకెళ్తుండగా సోలిపురం కట్ట మైసమ్మ సమీపంలో ఎదురుగా రాంగ్ రూట్‌లో అతివేగంగా వచ్చిన సిరిగిరి రాహుల్ బైక్ ఢీకొట్టగా ఈ ఘటనలో బైక్ హ్యాండిల్ రామ్‌చరణ్ చాతిలో బలంగా తగలడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. తారమ్మ తలకు గాయలవగా, ప్రియాన్సీ, రిషికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని పెద్దనాన్న హరీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీదేవి తెలిపారు.

## తల్లిదండ్రులు భగవత్ స్వరూపులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ కార్యక్రమంలో శనివారం సాయిబాబా మందిర ధర్మకర్త, ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. చిన్నారుల్లో సంస్కారం, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతికి మూలస్థంభమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు అలవరచుకుంటే భవిష్యత్తులో ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వినయం, బాధ్యత, మానవత్వం కూడా సమానంగా అవసరమని వివరించారు.అలాగే హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు ముద్రించిన "మానవులందరికీ భగవద్గీత" పుస్తకాలను విద్యార్థులకు అందజేసి, ప్రతిరోజూ కొంతసేపైనా పుస్తక పఠనం చేయాలని ప్రోత్సహించారు. భగవద్గీత బోధనలు జీవితానికి దారిదీపంలా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి, ప్రభు చైతన్య, అనిరిత, కె.వి రావు, నరేష్, శ్రీకాంత్, సరోజన, రఘు తదితరులు పాల్గొన్నారు. బాల సంస్కార్ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య భోజనాలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలో ప్రతి నెలలో వచ్చే అమావాస్య రోజున ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో భోజనాలు వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం మండల అద్యక్షులు అంచూరి యుగంధర్ అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో అమావాస్య సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని కొనియాడారు. ఈ సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఇమ్మడి అశోక్, జోన్ చైర్మన్ గందె సోమన్న, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, నాయకులు బోనగిరి నాగరాజు, అంచూరి శ్రీనివాస్, సుధీర్, శ్రీరాములు, చలమయ్య, మహిళా ప్రతినిధులు కమల, మాధవి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు చింత శ్రీను తల్లి ఎల్లమ్మ (75) మృతిచెందగా వారి భౌతిక కాయానికి బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, స్థానిక సర్పంచ్ చింత రవి, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి వెంట నాయకులు జోగు సోమ నర్సయ్య, యాదగిరి, హనుమంతు, యాదవరెడ్డి, కిష్టయ్య, వెంకన్న, కృష్ణ, మహేష్, లక్ష్మయ్య, కొండయ్య, పరశరాములు, మల్లేష్, నర్సింహులు, సోమయ్య, కొండయ్య, యాకూబ్ పాషా, రమేష్, శ్రీకాంత్, నరేందర్, అరుణ్, ఉపేందర్, శేఖర్, తదితరులున్నారు.

## పోలీస్ శాఖకు యువత అండ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వివిద సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎస్ఐ శ్రీకాంత్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్య వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల్ మాల, నాయకులు శ్రీకాంత్, అభి, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసిందని, ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. జూన్ 29, 30వ తేదీలలో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. జులై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

## పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్న ఆకాంక్ష

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన గాదెపాక అనిత సుధాకర్ బాబు దంపతుల కుమార్తె ఆకాంక్ష లండన్ నగరంలోని ప్రతిష్టాత్మక బిపిపి యూనివర్సిటీ నందు పోస్ట్ గ్రాడ్యుయేట్ విజయవంతంగా పూర్తి చేసుకుని పట్టా అందుకోవడం పట్ల స్థానికంగా తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బలహీన వర్గాలకు చెందిన ఒక దళిత బిడ్డ ఆకాంక్ష సాధించిన ఈ ఘనత ఇతర విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గ్రామపెద్దలు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజులలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కేంద్రం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించాలని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో కేంద్రం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిల్, పెట్రోల్, గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై అదనపు భారం మోపి ఆర్థికంగా ప్రజలు చితికి పోయేలా మోదీ విధానాలు ఉన్నాయని ఆయన కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ నిర్ణయం సామాన్యుని నడ్డి విరిచే విధంగా ఉందని ఆయన మండిపడ్డారు. పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను నియంత్రణలోకి తీసుకురావాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే రోజులలో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. అనంతరం దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మల్లేశం, పార్టీ నాయకులు దానియేల్, శ్రీనివాస్, దావీదు, వెంకటయ్య, సుధాకర్, మహేందర్, ఏలియా, శ్రీకాంత్, కీర్తిక, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, మహేందర్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అనేక లాభాలు



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో పనిచేస్తున్న, వ్యవసాయ కళాశాల, వరంగల్ వ్యవసాయ శాఖ సహకారంతో చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కమలాపూర్ మండలం వంగపల్లి రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. రాంబాబు (అసిస్టెంట్ (ప్రొ. ఉద్యానవన విభాగం) మాట్లాడుతూ... రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా తక్కువ యూరియా వాడకం వల్ల కలిగే లాభాల గురించి, పంట మార్పిడి చేయడం వల్ల కలిగే లాభాల గురించి సమర్థవంతమైన నీటి యజమాన్య పద్ధతుల పైన భూసారం పెంచడానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల పైన, సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. డాక్టర్. వి. పావని (టీచింగ్ అసోసియేట్‌వెటర్నీరి విభాగం) మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పశువుల పాక నిర్మాణానికి కావాల్సిన సబ్సిడీ ప్రోగ్రామ్స్ గురించి, గాలికుంటు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు జె. సంధ్య, టి. వైష్ణవి లు, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు



**ప్రజాపక్షం/గార్ల ;** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి కమిటీని ఏర్పాటు చేయడంపట్ల ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య నాగేశ్వరావు గార్ల మండల ఉద్యమకారులు హర్షంవ్యక్తం చేసి తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గార్ల మండల ఉద్యమకారులు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి త్యాగాలు వృధా కాకుండా అమరవీరుల కుటంబాలకు, ఉద్యమంలో అంగవైకల్యం చేదినవారికి,ఉద్యమ సమయంలో జైలు జీవితం గడిపినవారికి, ఉద్యమ సమయంలో పెట్టిన కేసుల వలన ఇప్పటికి న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రతీఒక్క ఉద్యమ కారుడికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల కుమార్ గౌడ్,గార్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లలమర్రి వీరస్వామి, నియోజకవర్గ నాయకులు మోతుకూరి విద్యాసాగర్, షేక్ యాకూబ్ పాష,తదితరులు పాల్గొన్నారు.

## పసర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**రైతు కష్టానికి గౌరవం దక్కేలా ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ములుగు జిల్లా పోలీసులు కట్టుబడి ఉన్నారని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పేర్కొన్నారు రైతు పండించిన ప్రతి గింజ సురక్షితంగా కొనుగోలు కేంద్రాలు నుంచి గమ్యస్థానాలకు చేరేవరకు పోలీస్ శాఖ రైతుల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు శనివిరం పసరలో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ధాన్యం రవాణాలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా వాహనాల కొరత కారణంగా ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయని రైతులు ఆదేశం చారు లారీ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి అవసరమైనన్ని లారీలు అందుబాటులో ఉంచాలని ఎస్పీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు రైతు చెమటతో పండించిన ధాన్యం వర్షానికి తడవకుండా నష్టపోకుండా సకాలంలో రవాణా అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటాం రైతుల కష్టం వృథా కాకుండా చూడటం ప్రతి అధికారీ భాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు ధాన్యం మొక్కజొన్న రవాణ పూర్యయ్యేంతవరకు ములుగు జిల్లా పోలీసులు ఎల్లా వేళలా రైతులకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు ఎస్పీ స్పందన పై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యలను స్వయంగా తెలుసుకొని వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్ ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పసర సీఐ దయాకర్ పసర ఎస్ ఐ తీజుద్దీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 24 నుంచి జులై 25వరకు ఎస్ఐఆర్ కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నట్లు ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జేసి బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, ఎన్నికల సూపరిండెంట్ శ్రీధర్, ఇతర అధికారులు, తదితులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

**ప్రజాపక్షం/కాటారం;**కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్లక్ష్యం చేస్తుందని టిపిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ,ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమని ఆరోపించారు.శనివారం మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించారు.ఈ సదర్భంగా కూలీలతో మాట్లా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూలీల సమస్యలను విన్న వారు ఏపిఓకు ఫోన్ చేసి తక్షణమే సమస్యలు పరిశ్కరించాలని సూచించారు.అనంతరం అంగోత్ సుగుణ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు.మహాత్మా గాంధీ పేరును తొలగించి కూలీలకు ఉఆధి హక్కును దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు.కూలీలకు పూర్తి పనిదినాలు కల్పించి పనుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు.కూలీలు జోదు రాజన్న,సత్యం,వెంకటయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 26,27 తేదీల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**ఈనెల 26 27 తేదీలలో మహబూబాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఎంపిక పోటీలు ఉంటాయని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్లు తెలిపారు. ఈ పోటీలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జరుగుతాయని వారు తెలిపారు. ఎంపికైన, క్రీడాకారులు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొంటారని, ఈ క్రీడలు 11, 13,15,17,19 సంవత్సరాల స్త్రీ పురుష విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. 11 మరియు 13 సంవత్సరాల విభాగంలో పాల్గొనే క్రీడాకారులు, సింగిల్స్ ఎంట్రీ ఫీజు 600 మరియు డబుల్స్ కు 800 రూపాయలు, అలాగే 15 మరియు 17 మరియు 19 మరియు మెన్ అండ్ ఉమెన్ విభాగాలు సింగిల్ విభాగాలు పాల్గొనె క్రీడాకారులకు 800 రూపాయలు డబుల్స్ కు 1000 రూపాయలు ఫీజు ఉంటుందని తెలిపారు. ఎంట్రీలు పంపే చివరి తేదీ ఈ నెల 24, ఎంట్రీలను డాక్టర్ కొమ్ము రాజేందర్, 9885160230, కె. సతీష్,8008204197, వద్ద నమోదు చేసుకోగలరు.

## పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి..

### సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి:**పెంచిన డీజిల్,పెట్రోల్,వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పెంచిన ఇందన ధరలను తగ్గించాలని ఆటోను తాడుతో లాగుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బోనగిరి మహేందర్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.